రాగం : తాళం : గానం :

రచన : వారణాసి నాగలక్ష్మి సంగీతం : కె. రామాచారి

# 33. ప్రణయ

ప॥ ప్రణయ భావమాలికలు ప్రేమసుధా గీతికలు
హృదయ వీణపై మీటిన మృదుమంజుల నాదాలు ॥ప్రణయ॥

చ॥1 పవనమా నీలో ఓ భాగమై ప్రియురాలి మేనిపై ప్రేమతో ఏచాలని
కుసుమమా నీలో ఓ రేకునై చెలియ కురులలో ఒదిగొదిగి పోవాలని
చినుకు చినుకున వలపు కలిపి పలకరించాలని
పలుకు పలుకున మనసు తెలిపి పలకరించాలని
ప్రతిక్షణము ............ మది మెదిలే ............ ॥ప్రణయ॥

చ॥2 హృదయమా ఏల ఈ కోరికా
వయ్యారి వాల్జడల ఉయ్యాల లూగాలని
మనసులో ఎందుకో తపనా
మరుమల్లె హారాలు మెడలోన వేయాలని
నీలికనుల నీడలలో నిగిడి పరవశించాలని
తీయనైన ఊహలలో తేలి తేలి పోవాలని
ప్రతిక్షణము............మది మెదిలే............ ॥ప్రణయ॥